www.spmvv.ac.in

# SPMVV IN NEWS

MAY,2026 VOLUME 3, ISSUE 5

## మహిళా వర్సిటీలో సంబరాలు

**ఏపీ రాజధానిగా అమరావతి చారిత్రాత్మక ఘట్టం**

**రాష్ట్ర ప్రజల కల నెరవేరింది : విసి ఉమ**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఏర్పాటు కావడంతో మహిళా వర్సిటీలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతి రాజధానిగా ప్రతిపాదన బిల్లును ఉభయ సభలలో ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం పద్మావతి మహిళా వర్సిటీలోని విద్యార్థినిలు, సిబ్బంది కోసం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేకంగా ప్రత్యక్ష ప్రసరాన్ని వీక్షించారు. పార్లమెంటు లో బిల్లు ఆమోదం కావడంతో ఆనందాలతో విద్యార్థులు కేరింతల కొట్టారు. చప్పట్లు కొడుతూ జై అమరావతి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్ చారిత్రాత్మక మైలురాయుగ నిలుస్తుందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి.ఉమ అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించగా, విద్యార్థులు ఆశ, సహనశక్తి, ఎంతోకాలంగా ఎదురు చూసిన కలల సాకారానికి ప్రతీకలుగా రంగురంగుల ముగ్గులు వేశారు. పాటలు పాడుతూ, సాయంత్రం క్యాంపస్‌ను వెలుగులతో అలంకరించేందుకు సిద్ధమవుతూ ఆనందోత్సాహాలతో క్యాంపస్ నిండిపోయింది. ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేకుండా ప్రజల ఆశలతో మాత్రమే మిగిలిపోయిన కఠిన పరిస్థితులను గుర్తుచేశారు. అమరావతి నిర్మాణం కోసం వేలాది మంది రైతులు తమ భూములను స్వచ్ఛందంగా ఇచ్చారని, ప్రాజెక్ట్ నిలిచిపోయిన సమయంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ బిల్లు ఆమోదం పొందడం ప్రజల ఆశయాలను సాకారం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగని, ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేదిగా పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష మాట్లాడుతూ ఇది కేవలం పరిపాలనా పురోగతికే పరిమితం కాకుండా ప్రజలకు భావోద్వేగ న్యాయం జరిగిన క్షణమని అన్నారు. అమరావతి అనేది సమిష్టి త్యాగం మరియు దూరదృష్టి గల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని, దీని పునరుద్ధరణ భవిష్యత్ తరాలకు ఆశను కలిగిస్తుందని చెప్పారు. ఐక్యుఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ టి. త్రిపుర సుందరి మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో దీర్ఘకాల దృష్టి సహనశక్తి ఎంత ముఖ్యమో ఈ ప్రయాణం తెలియజేస్తుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, పట్టుదలతో గొప్ప మార్పులు సాధ్యమవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

సెంట్రల్ నెట్‌వర్కింగ్ ఫెసిలిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎన్.నీలిమ మాట్లాడుతూ, బిల్లు ఆమోదం ఒక పెద్ద ప్రయాణానికి ప్రారంభం మాత్రమేనని తెలిపారు. రాజధాని నగరం పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభమైనప్పుడు మరింత ఘనంగా సంబరాలు జరుపుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీన్లు ప్రొఫెసర్ సి.వాణి, ప్రొఫెసర్ సుధ, పిఆర్వో అధికారి డాక్టర్ రజిని పాల్గొన్నారు.

## ఎస్‌పిఎంవివి విద్యాసంస్థ పారదర్శకత

**అత్యుత్తమ విధానాల అమలులో అత్యున్నత స్థాయి**



యూనివర్సిటీ(తిరుపతి),ఏప్రిల్ 9ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ (ఐఎస్ఓ) గుర్తింపును సాధించింది. ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. నాణ్యమైన విద్య, సమర్థవంతమైన పరిపాలన, నిరంతర అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న నిబద్ధతకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ నిదర్శనమని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ వెన్నం తెలిపారు. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి శివయ్య రెండురోజులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, నూతన ధృవీకరణ పత్రాలను విశ్వవిద్యాలయ అధికారులకు అందజేశారు. విశ్వవిద్యాలయ పురోగతిపై ఆయన స్పందిస్తూ, విద్యాసంస్థ పారదర్శకత , అత్యుత్తమ విధానాల అమలులో అత్యున్నత స్థాయి నిబద్ధతను ప్రదర్శించిందని కొనియాడారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ ఈ సాధన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సర్టిఫికేషన్ అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, సమ్మిళితత్వం ,విద్యాపరమైన విశిష్టత కోసం వర్సిటీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె చెప్పారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష మాట్లాడుతూ ఐఎస్ఓ ధృవీకరణ అనేది విశ్వవిద్యాలయం యొక్క విద్యా, పరిపాలనా ప్రక్రియల్లో నాణ్యత, పారదర్శకత ,నిరంతర మెరుగుదలకు లభించిన గుర్తింపు అని తెలిపారు. విద్య ద్వారా మహిళా సాధికారతకు నిరంతరం కట్టుబడి ఉందని డైరెక్టర్ ఐక్యూఏసి ఆచార్య టి.త్రిపురసుందరి పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ప్రతిరూపం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం



తిరుపతి నగరం, ఏప్రిల్:14 ఈరోజు పత్రిక ప్రతినిధి: తిరుపతి లో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (శ్రీపీఎం), స్థాపన దినోత్సవం మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు, ఏప్రిల్ 14, 2026న ఘనంగా నిర్వహించారు. మొదటగా విశ్వవిద్యాలయ స్థాపన దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారికి ప్రొఫ్. ఆర్. ఉషా, రిజిస్ట్రార్ మరియు ప్రొఫ్. టి. సుధా, డీన్ ఆఫ్ సైన్సెస్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా విద్యాభివృద్ధి కోసం విశ్వవిద్యాలయాన్ని అంబేద్కర్ జయంతి నాడు యన్టీఆర్ స్థాపించారు, ఆయన దూరదృష్టి, ఆలోచనలను స్మరించుకుంటూ, ఆ లక్ష్యాల సాధన దిశగా విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. తదనంతరం సావేరి గెస్ట్ హౌస్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని సెంటర్ ఫర్ అంబేద్కర్ స్టడీస్ & ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన డా. అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా స్మరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను సెంటర్ ఫర్ అంబేద్కర్ స్టడీస్ మరియు ఎన్ఎస్ఎస్ బ్యూరో సంయుక్తంగా విజయవంతంగా నిర్వహించారు.

## బలమైనది స్నేహబంధం: వీసీ ఉమ

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** హాస్టల్ అనేది పుస్తకాలకే పరిమితం కాదు.. మనసులు కలిసే చోటు. ఇక్కడ ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలిచే బలమైన బంధాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ పేర్కొన్నారు. వర్సిటీ వసతి గృహ వార్షికోత్సవాన్ని సోమవారం రాత్రి ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ మాట్లాడారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు వీసీ, రిజిస్ట్రార్లు జ్ఞాపికలు అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వార్డెన్ సావిత్రి, డిప్యూటీ, సహాయ వార్డెన్లు పాల్గొన్నారు.

## ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం లైవ్లీహుడ్ బిజినెస్ ఇన్‌క్యూబేటర్ సంయుక్తంగా మూడు నెలల పాటు నిర్వహించిన టైలరింగ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి డీన్ ప్రొఫెసర్ సి.వాణి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని, సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె ట్రైనీలతో పరస్పరం ముచ్చటించి, శిక్షణ ద్వారా వారు పొందిన అనుభవాలు, అభ్యాస ఫలితాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులు శిక్షణ ద్వారా అనేక రకాల దుస్తుల తయారీ నైపుణ్యాలను అభ్యసించామని, ఇది తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో స్వంత బుటిక్ స్థాపించేందుకు చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ కె. హైమావతి, ప్రీతీ, మాస్టర్ ట్రైనర్ పి.సునీత, శిక్షణ పొందిన ట్రైనీలు పాల్గొన్నారు.




## సమగ్ర విద్యపై ముగిసిన ఆన్లైన్ వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ విద్యాశాఖ ఆధ్వర్యంలో బియ్యం ఉషా ప్రాజెక్ట్ లోని సాఫ్ట్ కాంపోనెంట్ 22 కింద ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సమగ్ర విద్య అనే అంశంపై ఐదురోజుల పాటు జరిగిన వర్క్ షాప్ సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి డీన్ ప్రొఫెసర్ సి.వాని చీఫ్ గెస్ట్ గా వ్యవహరించారు. ఈ వర్క్ షాప్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, సెంట్రల్ యూనివర్సిటీ, న్యూఢిల్లీ డాక్టర్.పి.రామకృష్ణ, అన్నమయ్య జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ కె.జనార్ధన్ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. విద్యాశాఖకు చెందిన ప్రొఫెసర్ వి మాధవి స్పెషల్ టీచర్స్, జనరల్ టీచర్స్ పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఆరోగ్య కేంద్రం శ్రీ మారుతీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో బీ.ఎం.డి, డయాబెటిస్, ఫిజియో థెరపీ బిపి, రక్తంలో చక్కెర, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం మెడికల్ కన్సల్టెంట్ డాక్టర్ కె.పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సాయిశ్రీ ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి మారుతి హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఎం. మారుతి కృష్ణ ప్రత్యేకంగా హాజరై సిబ్బందికి ఆర్థోపెడిక్ చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎముకలు, కీళ్ల ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు. ఎక్కువసేపు కూర్చునే వారు సరైన భంగిమలో కూర్చోవాలని, మధ్య మధ్యలో లేచి నడవాలని సూచించారు. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం, యోగా, స్ట్రెచింగ్ అలవాటు చేసుకోవడం ద్వారా కీళ్ల నొప్పులను నివారించవచ్చని తెలిపారు. కాల్షియం, విటమిన్–డి సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని, ఉదయం సూర్యకాంతి పొందడం ద్వారా ఎముకల బలాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. అధిక బరువు మోకాళ్లపై ఒత్తిడిని పెంచుతుందని, కాబట్టి బరువును నియంత్రించుకోవాలని సూచించారు. మోకాళ్లు, వెన్ను వంటి భాగాల్లో నొప్పులు దీర్ఘకాలం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరించారు. సరైన పని వాతావరణం, కూర్చునే విధానం పాటించడం ద్వారా ఆర్థో సమస్యలను నివారించవచ్చని తెలిపారు. తర్వాత మారుతి హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హనీషా షుగర్ వ్యాధితో బాధపడుతున్న సిబ్బందికి పలు ఆరోగ్య చికిత్సలు నిర్వహించారు. బోధన, బోధనేతర సిబ్బంది, 40 ఏళ్లు దాటిన విద్యార్థినులు, పరిశోధకులు దాదాపు 150 మంది ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మారుతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మంచి ఆహారంతోనే ఆరోగ్యం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మనిషి మంచి ఆహారాన్ని స్వీకరించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని మహిళా విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ ఉమ అభిప్రాయపడ్డారు. పద్మావతి వర్సిటీ ఫార్మసీ విభాగ ప్రొఫెసర్ రజిత రూపొందించిన ఫుడ్ అనాలసిస్ పుస్తకాన్ని వీసీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మనం తీసుకుంటున్న ఆహారం ఏ మేరకు నాణ్యతతో ఉంది? ఆయా ఆహార పదార్థాల్లో ఎంత కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్, లిపిడ్లు కలిగి ఉన్నాయి? మనిషికి అవసరమైన శక్తిని ఇవ్వడంలో ఇవి ఎలాంటి ప్రభావాన్ని కలుగ చేస్తాయనే విషయాలను వివరంగా ఈ పుస్తకంలో విశ్లేషించారని అభినందించారు. విటమిన్లు, ఇవి కలిగించే భౌతిక, రసాయన ప్రభావాలు, జీర్ణక్రియ, మెటబాలిజం వంటి అంశాలను వివరంగా చర్చించారన్నారు. పాలు, పెరుగు, వెన్న, చీజ్, ఐస్‌క్రీమ్, వైన్, బీర్, స్పిరిట్ వంటి వాటిలోని మంచీ చెడులు, కల్తీని గుర్తించడం వంటి అంశాలను కూడా విశ్లేషించారని తెలిపారు. వ్యవసాయ రంగంలో వినియోగించే ఎరువులు, పురుగు మందుల ప్రభావం, ఆహార ఉత్పత్తులైన కూరగాయలు, ఆహార ధాన్యాలు, పండ్లు వంటి వాటిలో పురుగు మందుల అవశేషాలను గుర్తించడానికి సంబంధించిన శాస్త్రీయతను నిరూపించారని తెలిపారు. పీఎం-ఉష, మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సహకారంతో ఈ పుస్తకం రూపొందిందని తెలిపారు.


ఫుడ్ అనాలసిస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఉమ

## జూనియర్ సివిల్ జడ్జిగా
## మహిళా వర్సిటీ విద్యార్థిని

తిరుపతి(విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లా విభాగ విద్యార్థిని స్వర్ణ సుష్మా జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2019-22 మధ్య పద్మావతి మహిళా యూనివర్సిటీలోనే మూడేళ్ల లా కోర్సును పూర్తి చేసిన స్వర్ణ సుష్మా ప్రస్తుతం ఎల్ఎల్ఎం ఫైనలియర్ చదువుతోంది. వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష తదితరులు స్వర్ణ సుష్మాను అభినందించారు. ఒక వైపు చదువుకుంటూనే న్యాయమూర్తికిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లా విభాగాధిపతి ప్రొఫెసర్ సీతాకుమారి, అధ్యాపకులు కె.సునీత, సిబ్బంది పాల్గొన్నారు.



## జీవన నైపుణ్యాలపై వర్క్‌షాప్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ పీఎం ఉష యాక్టివిటీ 39 ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు మూడు రోజులు పాటు ఏర్పాటు చేసిన జీవన నైపుణ్యాల సామర్థ్య నిర్మాణ వర్క్‌షాప్ ప్రారంభమైంది. ధృతి హాల్లో సోమవారం ప్రారంభమైన కార్యక్రమానికి వీసీ ఆచార్య వి



ఉమ వర్క్‌షాప్ నిర్వాహకులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. రిజిస్ట్రార్ ఆర్ ఉష ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన మహిళ వర్సిటీ అధ్యాపకుల ద్వారా 2000 మంది విద్యార్థులు లబ్ధి పొందాలని తెలిపారు. మహిళా వర్సిటీ విద్యార్థులకు ఓరియంటేషన్, మెంటార్–మెంటీ విధానాలతో పాటు టీఓసిఐసి ద్వారా స్టార్టప్ ఫండింగ్‌ను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన బెంగళూరు నిమ్హాన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అంటు వ్యాధుల కంటే మానవ ప్రవర్తన వల్లే అధిక మరణాలు సంభవిస్తున్నాయని, అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా అనిశ్చితమైన జీవితాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని వివరించారు. కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్.రజిని మాట్లాడుతూ శిక్షణ, విద్య మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తూ సామాజిక సంబంధాలు, నైతిక విలువలతో కూడిన సమతుల్య జీవనాన్ని విద్యార్థులకు అందించాలని అధ్యాపకులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 8 వరకు కొనసాగుతుందని పీఎం ఉషా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలు డాక్టర్ జి.శిరీష, డాక్టర్ ఎస్.వజిహాబాను, ప్రొఫెసర్ సుష్మ, డాక్టర్ భార్గవి, డాక్టర్ నిహారిక, డాక్టర్ శాంతిశ్రీ పాల్గొన్నారు.

## మహిళ వర్సిటీలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమరావతి విద్యా కమిషనరేట్ ఆదేశాల మేరకు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో "స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర"




కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. "వాటర్ పాజిటివ్ ఆంధ్ర" లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతల ఏర్పాటు, నిర్వహణ పద్ధతులు, వర్షపు నీటి నిల్వ విధానాలు, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రాధాన్యతపై విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. నీటి వృథాను అరికట్టడం, భూగర్భ జలాలను పునరుజ్జీవింపజేయడం ద్వారా రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా తీర్చిద్దాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ చురుగ్గా పాల్గొన్నారు. ఆచార్య ఐ.వి. లలిత కుమారి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## మహిళా వర్సిటీ వాలీబాల్ జట్టు ఘన విజయం




**ప్రజాశక్తి - క్యాంపస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు రాష్ట్రస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకుంది. శ్రీ సంస్కృత విద్యాపీఠంలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో పద్మావతి మహిళా వర్సిటీ జట్టు ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతలకు రూ.20,000 నగదు బహుమతితో పాటు, విజేత ట్రోఫీ మెడల్స్‌ను అందజేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమ, ఇతర అధికారులు గెలుపొందిన క్రీడాకారిణులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం వర్సిటీకి గర్వకారణమని, క్రీడాకారిణుల కృషి, పట్టుదలకు నిదర్శనమని వారు కొనియాడారు. క్రీడల్లో రాణిస్తూ మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న విద్యార్థులను వర్సిటీ యాజమాన్యం అభినందించింది.

## భారతీయ జ్ఞాన వ్యవస్థలపై గ్రంథావిష్కరణ

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ బి.ఎన్.నీలిమ దేశీయ జ్ఞానం, సాంస్కృతిక అధ్యయనాల రంగంలో ఒక ముఖ్యమైన విద్యా కృషిగా రచించిన "ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్, హెరిటేజ్ ఆఫ్ ఎ టైమ్‌లెస్ సివిలైజేషన్ అనే గ్రంథాన్ని బుధవారం



వర్సిటీ విసి ఆచార్య వి.ఉమ ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ జర్నలిజం విభాగంలోని ప్రొఫెసర్‌గా, సెంట్రల్ నెట్‌వర్కింగ్ ఫెసిలిటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న నీలిమ రచనను వెస్ట్‌విల్లే పబ్లిషింగ్ హౌస్ ప్రచురించింది. ఈ సందర్భంగా విసి రచయిత చేసిన కృషిని ప్రశంసించారు. ఈ ప్రచురణ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, సాధారణ పాఠకులకు విలువైన వనరుగా నిలుస్తుందని ఆశిస్తున్నానన్నారు. భారత ప్రభుత్వం భారతీయ జ్ఞాన వ్యవస్థలను అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశపెట్టే ప్రయత్నాల నేపథ్యంలో ఈ గ్రంథం మరింత ప్రాధాన్యం సంతరించుకుందని తెలిపారు.